మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పాలమూరు ప్రాజెక్టును పూర్తిచేస్తాం

● పాలమూరు న్యాయయాత్ర ముగింపులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 17 : ఎన్ని అడ్డంకులొచ్చినా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలో నీళ్లందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచందర్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ముగింపు కార్యక్రమాన్ని శనివారం రాత్రి జడ్చర్లలోని నేతాజీచౌరస్తాలో కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కృష్ణానదిలో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం పోరాటం చేస్తామనిచ ఎట్టిపరిస్థితుల్లో కేఆర్‌ఎంబీకి అప్పగించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు హామీలను అమలు చేస్తున్నామని, మరో రెండు,మూడు రోజుల్లో మరో రెండు హామీలను అమలు చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే ఇందిరక్రాంతి పథకం ద్వారా మహిళలకు వడ్డీలేని రుణాలను అందించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు.

శిశువు మిస్సింగ్‌పై జిల్లా జడ్జి ఆగ్రహం

● నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 17 : పది రోజుల కిందట మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన వద్ద ఆరు నెలల చిన్నారి మిస్సింగ్ ఘటనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 7వ తేదీన అడ్డాకుల మండలం కందూరుకు చెందిన తల్లిదండ్రులు ఆరు నెలల చిన్నారితో కలిసి పాలమూరు దవాఖాన ఆవరణలో నిద్రించారు. అయితే తెల్లవారుజామున అక్కడే వారిని గమనిస్తూ ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు శిశువును ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే వైద్యశాల వర్గాల పనితీరుపై జడ్జి అసహనం వ్యక్తం చేశారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్‌తో పూర్తి వివరాలపై ఆరా తీశారు. సీసీ పుటేజ్‌ను పరిశీలించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిపై వెంటనే చర్యలకు ఆదేశించారు. జడ్జి వెంట జిల్లా న్యాయసేవాధికార ఇన్‌చార్జి కార్యదర్శి సంధ్యారాణి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హరికుమార్, దవాఖాన ఆర్‌ఎంవో డాక్టర్ శిరీష ఉన్నారు.

డాక్టర్ జీవన్‌తో మాట్లాడుతున్న జడ్జి పాపిరెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట) ఫిబ్రవరి 17 : చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేశ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని శనివారం మండల నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వైద్యఖర్చులకు సహాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంసహాయనిధి ద్వారా రూ.2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు.

ఎంపీటీసీ మృతి పార్టీకి తీరని లోటు

దేవరకద్ర, ఫిబ్రవరి 17 : మండలంలోని గూరకొండ ఎంపీటీసీ లక్ష్మీదేవమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నా రు. శనివారం లక్ష్మీదేవమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీలు రమాదేవి, నాయకులు డోకూర్ నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, వెంకట్రాములు, యుగేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

ఆరోపణలు కాదు.. అభివృద్ధి చేయాలి

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 17 : కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ సారథ్యంలో పదేండ్లలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభివృద్ధి చేతగాక ఆరోపణలకే పరిమితమయ్యారని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన చరిత్ర లక్ష్మారెడ్డికి ఉన్నదని, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. అధికారం ఉందని మూడు నెలలకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి మాటల్లో కాకుండా అభివృద్ధి చేసి చూపించాలన్నారు. గతంలో చేపట్టిన పనులను ప్రారంభిస్తూ మేమే చేశామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని మండిపడ్డారు. రోడ్లు వేయకుండానే కాంట్రాక్టర్లు బి ల్లులు తీసుకున్నారని ఆరోపించిన ఎమ్మెల్యే వాస్తవాలను బయటపెట్టి బాధ్యులపై చర్య లు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత విమర్శలు మాని నియోజకవర్గానికి మేలు చేసేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రణీల్‌చందర్, శ్రీశైలంయాదవ్, రఘుపతిరెడ్డి, నాగిరెడ్డి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షం

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
● ఆయా గ్రామాల్లో ఘనంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు
● స్వీట్లు పంపిణీ చేసిన గులాబీ నాయకులు

మక్తల్ టౌన్ : అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

దేవరకద్ర రూరల్ : కేక్‌కట్ చేస్తున్న స్వర్ణమ్మ, నాయకులు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 17 : కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా మారిందని, దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహంలో కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆశిరెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంటి రంగస్వామికి పూజలు..

గుంటి రంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కర్నిలో గుడి రంగస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మోసిన్‌ఖాన్ అన్నారు. శనివారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మెట్టుగడ్డలో అంధుల పాఠశాలలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహెమూద్, నాయకులు బుక్క మోహన్‌బాబు, హఫీజ్‌ఇద్రీస్ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 17 : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని డోకూర్‌లో దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల మధ్య కేక్‌కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

మూసాపేటలో..

మూసాపేట, ఫిబ్రవరి 17 : బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్ మం డలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకను ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మణ్, కొండయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 17 : బీఆర్‌ఎస్ పార్టీ ఉద్యమ నేత కేసీఆర్ లేకుంటే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే లేదని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల బస్టాండ్ అవరణలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రజలతో పాటు కలిసి కెక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 17 : మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా చిన్నచింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకుల కలిసి కేక్‌కట్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఫిబ్రవరి 17 : పట్టణంలోని చౌరస్తాలో మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు వేడుకలను మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు అశోక్‌గౌడ్, సురేశ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ టౌన్ : జిల్లా కేంద్రంలోని అంధుల పాఠశాలలో..

మన్యంకొండలో పూజలు..

పాలమూరు, ఫిబ్రవరి 17 : ఉద్యమ నేత, గులాబీ బాస్ కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర సమేత అలువేలు మంగమ్మ ఆలయంలో ఎంపీపీ సుధాశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ అనాథ ఆశ్రమంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓబులాయపల్లి సర్పంచ్ చంద్రకళ, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నర్సింహులు, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కార్యదర్శి వినోద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంతరెడ్డి, రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ..

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 17 : జడ్చర్లలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గులాబీ బాస్ కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, తెలంగాణ సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం 100పడకల ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, రమేశ్, రఘురాంగౌడ్, ఉమాశంకర్‌గౌడ్, లత, సతీశ్, చైతన్య, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ ఉన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, ఫిబ్రవరి 17 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాసులు, సత్యం, యాదయ్య, మాధవులు, అనంతరెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

కోయిలకొండ మండలంలో..

కోయిలకొండ, ఫిబ్రవరి 17 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఅప్షన్ సభ్యుడు ఖాజ, నాయకులు శమీమ్, సతీశ్, రాజు, నాజీమ్, నాగేశ్, మోహిన్, శ్యామ్, కుర్మయ్య, శ్రీను, నర్సింహులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, ఫిబ్రవరి 17 : మండలం కేంద్రంలోని క్షీరలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం బీఆర్‌ఎస్ అధినేత జన్మదిన వేడుకలు నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌పాటిల్, ఎంపీపీ పూర్ణిమ, జెడ్పీటీసీ అంజనమ్మ, నాయకులు శివరాజ్‌పాటిల్, శివప్ప పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ..

నర్వ, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అయ్యన్న, శంకర్, వెంకటేశ్వర్‌రావు, ఉమాపతి, అశోక్, కృష్ణ ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అనంతరం జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, గురులింగప్ప, కౌన్సిలర్ అమీరుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జగదీశ్, శివరాంరెడ్డి, వెంకట్రాములు, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 17 : మహ్మదాబాద్ మండలం దేశాయిపల్లి చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో మండల కేంద్రంలో ఎంపీపీ బక్క నర్సింహ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, నాయకులు బసంత్‌రాజ్, శరణప్ప, తిప్పన్న పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి, మాజీ సర్పంచ్ గోవర్ధన్, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, సుజాత, బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతయ్య, చంద్రశేఖర్, రాజేశ్, కొండారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజవర్ధన్‌రెడ్డి, సుధీర్‌కుమార్ రావు, చంద్రశేఖర్, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సిములు, మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్, మాజీ ఎంపీపీ శీనయ్య పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ యూత్ ఆధ్వర్యంలో సత్యేశ్వర అనాథ ఆశ్రామంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు రమేశ్‌నాయక్, గంగాధర్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు జంగారెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బంగారు, సోషల్ మీడియా అధ్యక్షుడు బీమ్‌రాజ్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మణ్, రవీందర్, రవీంద్ర, ఆచారి, రాఘవేందర్ పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూర్(కొత్తపల్లి), ఫిబ్రవరి 17 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మద్దూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సి.వెంకటయ్య, నాయకులు సలీం, వీరారెడ్డి, వెంట్రాములుగౌడ్, శివకుమార్ ఉన్నారు.

మూసాపేట : కస్తూర్బా పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

పాలమూరు : రెడ్‌క్రాస్‌లో కేట్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జడ్చర్ల టౌన్ : అంబేద్కర్ చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ప్రతి దరఖాస్తునూ పరిశీలించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 : రెవెన్యూ అంశాలకు సంబంధించి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో తాసీల్దార్లతో ఆయన మాట్లాడారు. మీ సేవ ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలని తెలిపారు. డబుల్ ఓటర్లు, మరణించిన వారి వివరాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీసీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీవో రవికుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

ఇంజినీరింగ్ విద్యపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న రామేశ్వర్‌రావు

పాలమూరు, ఫిబ్రవరి 17 : జిల్లా కేంద్రం సమీపంలోని జేపీఈఎన్‌సీ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జి.రామేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీర్ దేశానికి వెన్నెముక అన్నారు. సమాజంలో సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇంజినీర్స్ గొప్ప పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ కోర్సులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కోర్సులను భవిష్యత్ బాగు కోసం ఉపయోగపడే కోర్సులను ఎంచుకోవాలన్నారు. కోర్సులతోపాటు మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా జేపీఎన్‌సీఈ కళాశాల అభివృద్ధికి పరస్పర సంబంధం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ మదన్‌మోహన్, ఎంఎస్‌ఎన్ కంపెనీ ల్యాబ్ మేనేజర్ శ్రీకాంత్, కళాశాల చైర్మన్ రవికుమార్, కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షకుడు రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలించొద్దు

● నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 17 : అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. శనివారం కొత్తపల్లి తాసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి..

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 17 : సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10కి 10జీపీఏ సాధించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, డిక్షనరీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కన్యాకుమారి, వార్డెన్ నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

దేవరకద్ర, ఫిబ్రవరి 17 : మండలంలో కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవా ల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవ కార్యక్రమాన్ని భక్తులు శనివారం తెల వారు జాము న అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉ త్సవాల సందర్భంగా ఆలయంలో ఆఖండ భజనలు చేస్తు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవానికి భక్తు లు పట్టణంలోని తరలివచ్చి స్వామిని ద ర్శించుకొని గోవింద నామస్మరణ చేస్తు రథోత్సవాన్ని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రథాన్ని లాగుతున్న భక్తులు

ట్రాక్టర్ రివర్స్ పోటీలు

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 17 : మండలంలోని రాచాలలో నిర్వహిస్తున్న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించారు. గ్రామస్తులంతా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టిన ట్రాక్టర్ రివర్స్ డ్రైవింగ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

డీఐజీని కలిసిన డీఎస్పీ

నారాయణపేట, ఫిబ్రవరి 17 : నారాయణపేట డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన లింగయ్య శనివారం జోగుళాంబ జోన్ 7 డీఐజీ ఎల్‌ఎస్ చౌహాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో లింగయ్యను సీఐలు, ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

రాజాపూర్/బాలానగర్, ఫిబ్రవరి 17 : సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచందర్‌రెడ్డి చేపట్టిన న్యాయయాత్ర శనివారం మండలానికి చేరుకున్నది. కాంగ్రెస్ నాయకులు ఆయన కు ఘన స్వాగతం పలికారు. కల్లేపల్లి, రంగారెడ్డి, రాజాపూర్ గ్రామాల మీదుగా పాదయాత్ర చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మరింత అభివృద్ధికి పాటుపడుతామన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా బాలానగర్ మండలంలోని చెన్నంగులగడ్డతండాలో శనివారం స్థానిక నాయకులతో కలిసి సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి పర్యటించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 17 : ఆర్మీ బాలుర స్పోర్ట్స్ కంపెనీ, ఆర్టిలేరీ సెంటర్‌లో ఎంపికలకు దరఖాస్తులు చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 27వ వరకు హైదరాబాద్‌లో ఎంపికలు ఉంటాయని, వివరాలకు 939344772 1, 9704751001ను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంప్పు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హొటళ్ళు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటి యందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయ్‌లు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794